
మహా ప్రస్థానం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
25-1-2026







జిల్లాలో శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌ల అందజేత

# నేడు ఖమ్మంకు మంత్రి పొంగులేటి

**ఖమ్మం, మహా:** మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఖమ్మం జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఇప్పటికే మొదటి విడతలో నాలుగు వేల మంది శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లు జారీ చేయగా ఆదివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో మరో రెండు వేల మందికి లైసెన్స్‌లు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్లతో రాష్ట్రంలో నక్షా లేని 373 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని తెలిపారు.

## ఇన్ ఛార్జిలు వీరే

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావుకు కొత్తగూడెం కార్పోరేషన్ ఇన్ ఛార్జిలుగా నియమిస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రకటన విడుదల చేసింది.

## మునిసిపాలిటీలు ఇన్ ఛార్జిల వివరాలు

- ఎదులాపురం - తాతా మధు, ఎమ్మెల్సీ
- ఇల్లందు - ఆర్ జెసి క్రిష్ణ
- మధిర - నామా నాగేశ్వరరావు
- వైరా - పువ్వాడ అజయ్
- సత్తుపల్లి - కూరాకుల నాగభూషణం
- కల్లూరు - దిండిగల రాజేందర్
- అశ్వారావుపేట - ఉప్పల వెంకటరమణ
- కొత్తగూడెం - వద్దిరాజు రవిచంద్ర - రేగా కాంతారావు





# కొత్తగూడెం కార్పోరేషన్ బాధ్యత రవిచంద్రకే

### పురపోరుకు సమన్వయకర్తలను నియమించిన కేటీఆర్

### కార్పోరేషన్ కు రవిచంద్ర, రేగా కాంతారావు

### వైరాకు పువ్వాడ, ఎదులాపురంకు తాతా మధు

మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ రెడీ అయింది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు మరియు కార్పొరేషన్ల వారీగా ప్రత్యేక సమన్వయకర్తలను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియమించగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మునిసిపాలిటీలు, కార్పోరేషన్ బాధ్యతలు సీనియర్లకు అప్పగించారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను ఏకం చేయడం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల వ్యూహాలను రూపొందించడం ఈ సమన్వయకర్తల ప్రధాన బాధ్యతగా ఉంటుంది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి ముగిసే వరకు వీరు నిరంతరం ఆయా మున్సిపాలిటీల్లో అందుబాటులో ఉంటారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యంత కీలకమైన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో ఈ సమన్వయకర్తలు కీలక పాత్ర పోషిస్తారు. స్థానిక నాయకత్వంతో చర్చించి, గెలుపు గుర్రాలను గుర్తించి, నివేదికలను ఎప్పటికప్పుడు పార్టీ అధిష్టానానికి సమర్పిస్తారు. అంతేకాకుండా, పార్టీ రూపొందించిన ప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడం, బూత్ లెవల్ ఏజెంట్లను సమన్వయం చేయడం వంటి అంశాలను వీరు పర్యవేక్షిస్తారు.

కొత్తగూడెం, ఖమ్మం, మహా



## మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ

**బూర్గంపహాడ్, మహా:** గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో కూలీలకు చెల్లించాల్సి ఉన్న బకాయిలను  బ్యాంకు ఖాతాలో వేయకపోవడం, గ్రామసభలో ఉండవలసిన అధికారులు ఉండకపోవటంతో అగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్. సంవత్సరానికి గాను పనులు చేపట్టిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ పై సారపాక గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించినారు ఈ సభలో  సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ అధ్యక్షత వహించి ప్రసంగించారు . మొదటగా మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చాలన్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ ఇదే పేరును కొనసాగించాలని గ్రామసభలో ఆమోదింప జేసిన సర్పంచ్ జి కిషోర్ శివరాం నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రాంతంలో పనిచేసిన వారి కి అందించాల్సిన సౌకర్యాలు గాని చెల్లించాల్సిన కూలి డబ్బులు గానీ నేరుగా వారి ఖాతాలోకి సమయానుకూలంగా చేరే విధంగా అధికారులు కృషి చేయాలని అన్నారు గ్రామసభ నిర్వహిస్తున్నాము అంటే ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు హాజరవ్వాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించడం సరైన పద్ధతి కాదని అగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి పునరావృతం కాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని జవాబుదారీ తనంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్, గ్రామపంచాయతీ ఈవో మహేష్ కుమార్, పాలకవర్గ సభ్యులు కొమరం సావిత్రి ,ముచ్చ వెంకటేశ్వరరావు, మూలం నవ్యశ్రీ, పాడి అశోక్, ఏసోబు, బీమా, మిగతా సభ్యులు మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మరియు ఈజీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపునివ్వాలి

**25న జరిగే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభను జయప్రదం చేయండి**

**సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష పిట్టల నాగేశ్వరరావు**





**కారేపల్లి, మహా:** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల హక్కుల సాధన కొరకే ఈనెల 25న ఖమ్మం పట్టణంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో 24 మహాసభను నిర్వహిస్తున్నట్లు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల అధ్యక్షులు  పిట్టల నాగేశ్వరరావు అన్నారు.శనివారం మండల కేంద్రమైన కారేపల్లిలో  గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే 24వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పిట్టల నాగేశ్వరరావు, అనంతారపు వెంకటాచారి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల పల్లెలలో  ప్రతి నిమిషం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇచ్చే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.గుర్తింపు నిచ్చేందుకు ఆర్.ఎం.పి పి ఎం పి లకు పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి ప్రాథమిక వైద్యం చేసుకొనేందుకు సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. ప్రభుత్వం అందించే వైద్య సేవలలో గ్రామీణ వైద్యులకు భాగస్వామ్యం కల్పిస్తే గ్రామస్థాయిలో పూర్తి విజయవంతం అవుతుందన్నారు.ఈ మహాసభకు విశిష్ట అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి  వాకిటి శ్రీహరి,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ,ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఖమ్మం జిల్లా డీఎంహెచ్ఓ రామారావు,అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్ తోపాటు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు.ఈనెల 25న జరిగే మహాసభకు ఉమ్మడి ఖమ్మం ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్రిమిన వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి,జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్,గరిడేపల్లి వెంకటరామయ్య, ఆకారపు రఘు,సింగరేణి మండల అధ్యక్షులు మండేపూడి బీరయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మెగా హెల్త్ క్యాంప్



**చర్ల మహా:** మండల లీగల్ సర్వీస్ కమిటీ భద్రాచలం వారి ఆధ్వర్యంలో  మెగా హెల్త్ క్యాంపుకు ముఖ్యఅతిథిగా భద్రాచలం జడ్జి శివ నాయక్. చర్ల మండలం లింగాపురం పంచాయతీ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు. మెగా హెల్త్ క్యాంప్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ భద్రాచలం జడ్జి శివనాయక్ మాట్లాడుతూ చర్ల మండలంలో ఉన్న ఏజెన్సీ ఆదివాసి బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం చేపించుకోలేని స్థితిలో ఉన్నారని అందుకే ఈ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించటం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చర్ల మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి ఎంపీడీవో ఈదయ్య ఈ మెగా క్యాంపు ఉద్దేశించి మాట్లాడారు  పాల్వంచ ఎల్ వి ప్రసాద్ కంటి వైద్యశాల మేనేజర్ దేవి శంకర్రావు  ఆధ్వర్యంలో సిబ్బందితో లింగాపురం పాడు గ్రామంలో  ఐ క్యాంపు ఏర్పాటు చేపించి చర్ల మండలం లో ఉన్న ప్రజలకు కంటి పరీక్షలు జరిపించి మెరుగైన మందులు ఇప్పించడం జరిగింది అట్లాగే కొయ్యూరు ఆస్పటల్  నుండి లిహోమియోపతి డాక్టర్ గుండెపూడి పూజ



## మన ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటారు

**సత్తుపల్లి, మహా:** మూర్తి త్రయం (రామకృష్ణ పరమహంస, శ్రీ శారదామాత, స్వామి వివేకానంద )లు భారత దేశ ఆధ్యాతికతను  ప్రపంచానికి పరిచయం చేశరని స్థానిక శ్రీ రామకృష్ణ, వివేకానంద సేవాసమితి నిర్వాహకులు చీకటి శ్రీనివాసరావు, పసుపులేటి నాగేశ్వరరావులు అన్నారు. ఆ సంస్థల ఆధ్వర్యంలో మూర్తి త్రయం పుస్తకాలను ఇటీవల విద్యార్థులకు అందజేసి కొద్దిరోజుల తరువాత దానిపై ప్రతిభా పోటీలు నిర్వహించారు. శనివారం విశ్వశాంతిలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ పరమహంస ఆధునిక భారత ఆధ్యాత్మిక గురువు అని భక్తి, జ్ఞానం, కర్మ మార్గాల ద్వారా దైవానుభూతి సాధ్యమే అని తన జీవితం ద్వారా చూపించారని అన్నారు. శారదామాత శ్రీ రామకృష్ణ పరమహంస ధర్మపత్ని ఆధ్యాత్మిక తల్లి, కరుణ, సహనం, మాతృత్వానికి ప్రతీక అని కొని ఆడారు. స్వామి వివేకానంద శ్రీ రామకృష్ణ పరమహంస శిష్యుడు అని, భారత యువతకు మహా ప్రేరణ అని, భారత ఆధ్యాత్మికతను ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు అని  పేర్కొన్నారు. విశ్వశాంతి విద్యాలయంలో నిర్వహించిన మూర్తి త్రయం పాఠ్యాంశం నుండి నిర్వహించిన పోటీల్లో రోహన్, బలసంతోశ్, శ్రీరామ్, హర్ష, ప్రజ్వలిత, పాతీ మున్నీసా, మార్దవసాయి, దీపిక, ప్రవల్లిక,యశ్వంత్ విష్ణు, వైష్ణవి, హేమ చంద్ర, రఘుదీప్, కౌషర్ విజేతలుగా  నిలిచారు.

## వైరా క్రాంతి కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం

**వైరా,మహా:** క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ భారతీయ ఎన్నికల సంఘాన్ని 1950లో ఏర్పాటు చేశారని ఆ తరువాత 2011 జనవరి 25 నుండి జాతీయ ఓట్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి ముఖ్యమైన బాధ్యత అని ఓటు ద్వారా మనం అర్హులైన నిజాయితీగల ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటాము. ఆ రకంగా దేశ భవిష్యత్తును నిర్మించుకోవచ్చు. యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని నిజాయితీగల ప్రజా ప్రతినిధులు ఎన్నుకోవాలి. " నా ఓటు– నా హక్కు"  అనే భావనతో ప్రతి ఎన్నికల్లో పాల్గొనాలి. ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాకుండా అది దేశ అభివృద్ధికి మన వంతు బాధ్యత అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్య  సంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపల్ కృష్ణారావు, మజీద్, వేణు, చైతన్య  అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## స్వచ్ఛ అన్నారుగూడెంగా గుర్తింపే లక్ష్యం

**తల్లాడ జనవరి 24, ( మహా):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ ప్రతిరోజు ఏదో ఒక వార్డులో స్వయంగా పర్యటిస్తూ పనులను పర్యవేక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు పంచాయతీ సిబ్బందితో కలిసి ఆయా వార్డుల్లో సమస్యలను స్వయంగా ఆయనే అడిగి తెలుసుకుంటూ మరుసటి రోజు అవార్డుల్లోనే సిబ్బందితో కలిసి తిరుగుతూ సైడ్ డ్రైనేజ్ తీపిస్తూ,రోడ్లను శుభ్రం చేయిస్తూ,వృధాగా రోడ్లపై నిలిచిన నీటిని తొలగిస్తూ,వీధుల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే శనివారం బీసీ కాలనీలో విద్యుత్ వైర్లను సరి చేయించి వీధిలైట్లను ఏర్పాటు చేశారు.ఏ వీధిలో కూడా విద్యుత్ సరఫరా లోపం,అపరిశుభ్రత లోపాలు కనిపించకూడదని ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందికి ఆయన నిర్దేశించారు. అందరి సహకారంతో గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు,పల్లె దవాఖాన డాక్టర్,పంచాయతీ గుమస్తా రమేష్,విద్యుత్ సిబ్బంది,మల్టీపర్పస్ వర్కర్లు,సంబంధిత ప్రాంత అంగన్వాడీ టీచర్,ఆశా కార్యకర్తలు,వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

## రూ. 4వేల ఆర్థిక సహాయం అందజేత

**పినపాక, మహా:** మండల పరిధి తోగ్గూడెం పంచాయతీ గోవిందపురం గ్రామానికి చెందిన తాటి నవీన్(25)మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న తోగ్గూడెం పంచాయతీ బీఆర్ఎస్ నాయకులు నవీన్ మృతదేహానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నవీన్ మృతి కుటుంబానికి గ్రామస్తులకు తీరనిలోటు అని క్షణికావేశంలో తప్పుడు నిర్ణయం తీసుకోకూడదని అన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడవద్దని బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.అనంతరం నవీన్ దహన సంస్కారాల నిమిత్తం రూ. 4వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తోగ్గూడెం మాజీ ఉప సర్పంచ్ బుస్సీ శ్రీనివాసరావు , మాజీ ఎంపీటీసీ డాక్టర్ సత్యం,నాయకులు గొగ్గేల బజారు, సూర నరసింహారావు, ఉడుగుల రామచంద్రు, తాటి నరసింహారావు, సాగర్, రామకృష్ణ, చిరంజీవి, మధు,తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పాయం విస్తృత పర్యటన



**పినపాక,మహా:** మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్ల పనులకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ బయ్యారం, ఎల్చిరెడ్డి పల్లి, పాత రెడ్డిపాలెం గ్రామ పంచాయతీల్లో పలు సీసీ రోడ్ల నిర్మాణా లకు ఆయన శంకుస్థాపన చేశా రు. పలు కుటుంబాలను ఆయన ఈ సంద ర్భంగా పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు కీలకమని, రోడ్లతో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, తహసీల్దార్ గోపాల కృష్ణ, ఎంపీడీవో సంకీర్త్, ఎంపీ ఓ వెంక టేశ్వరరావు, పిఆర్ ఏఈ వంశీకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయ కులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎంపీ వద్దిరాజుకు జన్మదిన వేడుకలు



**కొత్తగూడెం, మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు చేరుకున్నప్పుడు బీఆర్ఎస్ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు.ఎంపీ రవిచంద్ర తన జన్మదినం సందర్భంగా హైదరాబాద్ నుంచి ఖమ్మం ఆ తర్వాత కొత్తగూడెం విచ్చేయగా పోస్టాఫీసు సెంటరులో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు,ఆయన కుమారుడు రాఘవ, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ తదితర ప్రముఖులు భారీ క్రేన్ సాయంతో గజమాల వేసి ఘన స్వాగతం పలికారు.ఆ తర్వాత ఊరేగింపుగా పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ చేరుకున్నారు.ఎంపీ రవిచంద్ర జన్మదినం సందర్భంగా పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకటేశ్వర రావు,రాఘవ తదితరులు ఎంపీ రవిచంద్ర చేత భారీ కేక్ కట్ చేయించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజును పార్టీ నాయకులు కనకేష్ పటేల్,రాజు గౌడ్,కాపు కృష్ణ,నవతన్,డిష్ నాయుడు,శాంతినాయక్,అన్వర్ పాషా,చందూనాయక్, గోవాడ గుణచరిత్ తదితరులు శాలువాలతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.







## కొమ్ముగూడెం జీపీ భవన్‌కు శంకుస్థాపన

**కారేపల్లి, మహా :** సింగరేణి మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామపంచాయతీ కార్యాలయ భవన్ కు శనివారం సర్పంచ్ కల్తి భద్రయ్య శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన కరపటి వెంకటమ్మ జీపీ భవన నిర్మాణానికి స్థలాన్ని దానం చేశారు. దానిలో కోమ్ముగూడెం పాలకవర్గం ఆధ్వర్యంలో భూమి భూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. స్థదాత కరపటి వెంకటమ్మను పాలవర్గం అభినందించి సన్మానించింది. ఈసంధర్భంగా సర్పంచ్ కల్తి భద్రయ్య మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో పంచాయతీ అభివద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పూనెం రమ, కార్యదర్శి గుగులోతు లోకేశ్వరి, వార్డు సభ్యులు నగేశ్, శ్రీను, భవాణి, విష్ణుమూర్తి, హరీష్, గ్రామస్తులు సట్టు వీరభద్రం, పెనక సత్యం, పూనెం వెంకటేశ్వర్లు, నర్సింహరావు, ఈసం రాజు, అశోక్, వర్స సీతారాములు, పెనక వెంకన్న, శ్రీను, జగన్, పాయం కోటి తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి సంత నిలుపుదల చేయాలని తీర్మానం

**కారేపల్లి, మహా:** కారేపల్లి సంత ను నిలుపుదల చేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానించినట్లు పంచాయతీ కార్యదర్శి నెహ్రు ఒక ప్రకటనలో తెలిపారు. సంతకు వచ్చు ఆదాయంలో గ్రామపంచాయతీకి 15శాతం చెల్లించాలని, దానిని 2014 నుండి చెల్లించటంలేదని ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి గ్రామపంచాయతీ తీర్మానం నెం.20 ద్వారా ఆదివారం జరిగే సంత ను నిలుపుదల చేస్తున్నట్లు కార్యదర్శి తెలిపారు.

## ముగ్గురు సైబర్ నేరస్తులు అరెస్టు



**ఖమ్మం, మహా:** ఆన్లైన్లో ట్రేడింగ్,ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించిన రెండు వేర్వేరు కేసుల్లో ముగ్గురిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కర్ణాటక రాష్టశీ లోని బెంగుళూరు సిటీ లో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునిల్ దత్ తెలిపారు.కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన వ్యాపారం వేత్త కు ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్, ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 30 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో సైబర్ నిందుతులు మధు (38. సం) రూప (36 సం) జాయింట్ అక్కౌంట్ కి 7 లక్షల వెళ్లినట్లు తెలిపారు. మరో కేసులో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రైవేట్ ఉద్యోగికి పార్ట్ టైమ్ జాబ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 9 లక్షలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులోనిందుతుడు సెంథిల్ కుమార్ (46సం) అక్కౌంట్ కు 25 వేల రూపాయిలు వెళ్లినట్లు పేర్కొన్నారు. ముగ్గురు నిందుతులను బెంగుళూరులో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ, జన.=.ఎ. ఫణిందర్, ఇన్స్పెక్టర్ నరేశ్ , ఎస్సై లు రశీజిత్ కుమార్ , విజయకుమార్ లను,కానిస్టేబుల్స్ భాను మూర్తి ,కిషన్ రావు , కృష్ణ రావు , నాగేంద్రమ్మ,సుప్రియా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని సీపీ అభినందించారు.

## ఎంపీ రవిచంద్ర జన్మదినం సందర్భంగా అన్నదానం



**భద్రాద్రి కొత్తగూడెం,మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు భూపతి శ్రీనివాసరావు, మూడు జయరాం ముందుండి నిర్వహిస్తూ అన్నదానంతో ప్రజాసేవకు అర్థం చెప్పారు. ఈ సందర్భంగా పేదలు, నిరుపేదల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని అన్నదానం స్వీకరించగా, సేవాభావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు పొందింది. అనంతరం రాజ్యసభ సభ్యులు మద్దిరాజు రవిచంద్ర దీర్ఘాయుష్షు, ఆరోగ్యంతో ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

FOLLOW: @ANNTELUGU
25-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# సమ్మక్క సారక్క వన ప్రవేశంతో ముగిసిన జాతర

## భావోద్వేగానికి లోనైన భక్తులు.. ప్రకృతితో మానవ సంబంధాన్ని చాటిన వనదేవతలు

**జూలూరుపాడు, మహా:** మండల పరిధిలోని పడమట నర్సాపురంలో జరిగిన ప్రపంచ ప్రసిద్ధ ఆదివాసి గిరిజన దేవతలైన సమ్మక్క సారక్క వనదేవతల జన జాతర భక్తుల జయ జయ ద్వానాల నడుమ శనివారం ఘనంగా ముగిసింది. జాతర అనంతరం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన వన ప్రవేశ కార్యక్రమం తో ఆదివాసి దేవతలు తిరిగి అడవిలోకి వెళ్లినట్లు ఆదివాసి గిరిజనులు విశ్వసిస్తారు. ఆదివాసీల ఆరాధ్య దేవతలైన సమ్మక్క సారక్కలు అన్యాయ పాలకులపై పోరాటం చేసిన అనంతరం సాధారణ మరణం చెందకుండా, అడవి దేవతలుగా అవతరించారని పురాణ గాథలు చెబుతున్నాయి. ఈ విశ్వాసానికి ప్రతీక ప్రతి జాతర ముగింపులో వన ప్రవేశం ఆచారంగా నిర్వహిస్తారు. వన ప్రవేశం సందర్భంగా సమ్మక్కను సరిచెట్టు వద్ద, సారక్కన కుంకుమ చెట్టు వద్ద ప్రతికాత్మకంగా పూజించి అడవిలోకి పంపారు. వేలాదిమంది భక్తులు జాతర కార్యక్రమాన్ని తిలకించి భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. విద్యుత్ కాంతులు, సహబంతి భోజనాలు, కొమ్ము నృత్యాలు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జనం వీడి వన ప్రవేశంతో నర్సాపురం జాతర ముగియడంతో భక్తులు భావోద్వేగానికి లోనయ్యారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా నిలిచిన సమ్మక్క సారక్క జాతర వన ప్రవేశంతో ముగియడం ద్వారా ప్రకృతితో మానవుని అనుబంధాన్ని చాటిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ జాతరకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన వారందరికీ జాతర నిర్వాహకులు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.









# టీ కాచిన ఎమ్మెల్యే భర్త డాక్టర్ మట్టా దయానంద్

**సత్తుపల్లి(కల్లూరు),మహా:** కల్లూరు పట్టణం- మెయిన్ రోడ్ విజయ్ రావు కాఫీ షాప్ లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌లు  కల్లూరు పట్టణ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువత, కాంగ్రెస్ కార్యకర్తలు తో కలిసి టీ త్రాగరు.  సామాన్య వ్యక్తుల వలే షాప్ లో అందరితో సరదాగా మాట్లాడుతూ”  టి “ తాగుతున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్యే భర్త ఇరువురు  సరదాగా ప్రజలతో  గడిపారు.ఈ సందర్భంగా కల్లూరు పట్టణ ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు.నూతన కల్లూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కీ అందించాలి అని ప్రజలను కోరారు.మేము మీ ఇంటి బిడ్డలం అని నిత్యం ప్రజల్లో ఉంటాము అని, మీ కష్ట సుఖాల్లో తోడుగా వుంటూ, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందిస్తూ ఈ సత్తుపల్లి నియోజకవర్గం ను  సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు.  కాఫీ షాప్ లో ఎమ్మెల్యే భర్త  దయానంద్  టీ కాచి సందడి చేశారు.కల్లూరు పట్టణం లో దయానంద్ దంపతులు అందరి తో సరదాగా గడుపుతు హంగామా చేశారు.



## వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు



**దమ్మపేట ,మహా:** వ్యవసాయ సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు వేదికగా దమ్మపేట మండలం నిలవబోతోందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం మండలంలోని మల్కారం పంచాయతీ లో రైతులతో కలిసి వ్యవసాయ సాగు క్షేత్రారను ఆయన పరిశీలన చేశారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, కృషివాస్ యాప్ ద్వారా సాగు భూములను అనుసంధానం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా  మల్కారం గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని, యాప్ పనితీరును స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాటిలైట్ సాంకేతికతతో పనిచేసే ఈ యాప్ రైతులకు ఒక డిజిటల్ రక్షణ కవచంలా మారుతుందని పేర్కొన్నారు. ప్రతి రైతు పొలాన్ని ఆ యాప్ తో జియో ట్యాగింగ్ చేయడం ద్వారా, పంట ఎదుగుదల, తెగుళ్ల వ్యాప్తిని ఇంటి నుంచే పర్యవేక్షించవచ్చని తెలిపారు. పంటకు చీడపీడలు ఆశించకముందే ఈ యాప్ రైతులకు సమాచారం అందిస్తుంది. ఎక్కడైతే తెగులు ఉందో అక్కడ మాత్రమే  మందులు చల్లడం వల్ల మందుల ఖర్చు భారీగా తగ్గుతుందని, పొలం వెళ్లకుండానే  స్మార్ట్ ఫోన్  ద్వారా పంట ఆరోగ్యాన్ని  తెలుసుకోవచ్చని, ఇక్కడి ఫలితాలు ఆధారంగా ఈ ప్రాజెక్టును రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని కలెక్టర్  స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూనిర్వాసితులకు అండగా ఉంటాం

## డాక్టర్ మట్టా దయానంద్






**సత్తుపల్లి(కల్లూరు), మాహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సుమారు 200 కోట్ల రూపాయల వ్యయంతో కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో చేపట్టబోతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనుల పురోగతిని మరియు భూసేకరణ అంశాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ గారు స్వయంగా పరిశీలించారు. శనివారం ఆయన సంబంధిత అధికారులైన ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్ట్ డీ ఈ, పీ ఆర్ డీ ఈ, తహసీల్దార్ కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్మాణం కోసం తమ భూములను అందించిన చెన్నూరు మరియు పరిసర గ్రామాల రైతులతో డాక్టర్ దయానంద్  నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూములు అందించిన రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్  పూర్తి స్థాయిలో అండగా ఉంటారని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఈ ప్రాంత విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని, దీని కోసం సహకరించిన రైతుల త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# జర్నలిజానికే వన్నె తెచ్చిన చంద్ర

## రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** జర్నలిస్టుగా సుదీర్ఘ కాలంగా పనిచేస్తూ జర్నలిజం రంగానికే వన్నె తెచ్చిన ఆదర్శప్రాయుడు చంద్ర నరసింహారావు అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ జర్నలిస్ట్ కాలనీకి చెందిన చంద్ర నరసింహారావు గత 25 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా పనిచేసి అందరి మన్ననలు పొందిన సందర్భంగా పాల్వంచ పౌరసమాజంఆధ్వర్యంలో శనివారం ఘన సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ ప్రజలతో నిత్యం మమేకమై వుంటూ జర్నలిస్టుగానే కాకుండా ప్రజాసేవలో వుండే మంచి నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.



# చెత్తను ఎత్తిపోశారు!




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** చుంచుపల్లి మండలం రాంనగర్ కాలనీలో భారీ ఎత్తున చెత్త పేరుకుపై దుర్వాసన వెదజల్లడంతో ఆ ప్రాంతవాసులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దుర్వాసన సమస్య కొన్ని నెలలుగా ఉండగా ఈ సమస్యపై శనివారం మహా దినపత్రికలో "12వ వార్డులో పడకేసిన పారిశుధ్యం" అనే కథనం ప్రచురితం కావడం జరిగింది. ఈ కథనానికి పారిశుద్ధ్యం విభాగం అధికారులు స్పందించి ఆ ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తను ఎత్తిపోశారు. ఇదిలా ఉండగా ప్రతిరోజు రాంనగర్ లో పారిశుద్ధ్య పనులు కొనసాగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. డ్రైనేజీలను శుభ్రపరచడంతో పాటు లేని చోట కొత్త డ్రైనేజీల సదుపాయాన్ని కల్పించాలని పలువురు కోరుతున్నారు.

FOLLOW: @ANNTELUGU
25-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అశ్వారావుపేట గడ్డపై మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయం

## మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

### కార్యకర్తల సమన్వయంతో మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యం: మెచ్చా, తాటి వెల్లడి



**అశ్వారావుపేట,మహా:** అశ్వారావుపేటలోని సత్యసాయి కళ్యాణ మండపంలో శనివారం నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నియోజకవర్గానికి అందిన 100 పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల, సెంట్రల్ లైటింగ్ వంటి అభివృద్ధి పనులే రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు, అంతేకాకుండా పార్టీ సర్వేల్లో నియోజకవర్గం అగ్రస్థానంలో ఉందని, త్వరలోనే కేటీఆర్ పర్యటన కూడా ఉండబోతుందని వెల్లడించారు. అనంతరం నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రసంగిస్తూ పార్టీకి కార్యకర్తలే అసలైన బలమని, నాయకుల మధ్య ఉన్న సంపూర్ణ సమన్వయంతో మున్సిపాలిటీ ఎన్నికల్లో ఏకపక్ష విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో కష్టపడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ వివరించి ప్రజల మద్దతు కూడగట్టాలని కోరారు. ఈ సందర్భంగా నేతలందరూ కలిసి ఇటీవల మరణించిన కొల్లి లాజర్ కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం చిక్కం గోపాల్ కృష్ణ నివాసంలో స్థానిక ఎన్నికల వ్యూహాలపై కీలక చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు, నియోజకవర్గం నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్‌లో సీపీఐ నాయకుల చేరిక

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల వేళ అధికార పార్టీ మిత్రపక్షమైన సీపీఐ పార్టీ నుంచి పలువురు శనివారం బీ ఆర్ ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బీ ఆర్ ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేగ మాట్లాడుతూ రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.



# బెల్టు షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### సర్పంచ్ కి వినతిపత్రం అందచేసిన 14వ వార్డు మెంబర్ కొమరం సావిత్రి



**బూర్గంపాడు, మహా:** సారపాక పట్టణంలో విచ్చలవిడిగా అధిక రేట్లకు విక్రయిస్తూ గుడి బడి అని తేడా లేకుండా మద్యం బెల్టు షాపులను నడిపిస్తూ దందా నిర్వహిస్తున్న సంబంధిత వారి పై పాలకవర్గంలో తీర్మానం చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవటానికి కృషి చేయాలని సారపాక మేజర్ గ్రామపంచాయితి సర్పంచ్ గుగులోతు కిషోర్ శివరాం నాయక్ కు, ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్ లకు వినతిపత్రం అందజేసిన 14వ వార్డు మెంబర్ కొమరం సావిత్రి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ నలుమూలల నుండి పొట్ట చేత పట్టుకొని పనుల కోసం వచ్చిన వారు ఎక్కడపడితే అక్కడ బెల్టు షాపులు ఉండటం వల్ల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు ఇంత జరుగుతున్న ఎక్కడ నిద్రపోతున్నారని ప్రశ్నించారు అవినీతి లో కూరకపోయి బెల్ట్ షాపులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు దారితీస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతం ఏరియాలో పిసా గ్రామసభ అనుమతి లేకుండా మద్యం షాపులు నడపడమే కాకుండా ఎక్కడపడితే అక్కడికి బెల్ట్ షాపులకు ఎలా మద్యం సరఫరా చేస్తారో సంబంధిత వ్యాపారాలు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోతు కిషోర్ శివరాం నాయక్ మాట్లాడుతూ తప్పనిసరిగా పాలకవర్గ సమావేశంలో తీర్మానం చేసి సంబంధిత అధికారులకు సమాచారం అందించి చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, హెచ్ఆర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దామర ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు